క్లుప్తంగా

కొనసాగుతున్న జీజేఆర్ కప్ క్రీడాపోటీలు



తుల్జారావుపేటలో క్రీడా పోటీలను పరిశీలిస్తున్న మంత్రి తనయుడు వేమన్‌రెడ్డి

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో జీజేఆర్ కప్ క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, పరుగుపందెం, టెన్నిస్, పోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఈ క్రీడా పోటీలను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తనయుడు వేమన్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధరావతు కుమారి బాబు నాయక్, జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన

దురాజ్‌పల్లి : ధరణి పోర్టల్‌లో వ్యవసాయ భూమిని ఎస్ఎస్పీ కాలువ కింద తప్పుగా నమోదు చేశారని, ఏడేళ్లుగా కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నా కలెక్టర్ పట్టించుకోవడం లేదని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మిద్సనపల్లి సోమమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి మాట్లాడారు. ధరణిలో వివరాలు తప్పుగా నమోదైన విషయమై అప్పటి తహసీల్దార్ జయశ్రీని అడిగితే రూ.5లక్షలు లంచం డిమాండ్ చేశారని ఆరోపించారు. మా భూమి మాకు దక్కకపోతే కలెక్టరేట్ ఎదుటే చావుకు సిద్ధమని కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తమ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. నిరసన తెలిపిన వారిలో మిద్సనపల్లి గుండమ్మ, వెంకన్న, కోటయ్య, భీమయ్య, సాలమ్మ తదితరులు ఉన్నారు.

ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణదారులకు జరిమానా



సూర్యాపేటలో మున్సిపల్ సిబ్బంది స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లు

సూర్యాపేట : 125 మైక్రాన్‌ల కంటే తక్కువ కవర్లు ఉపయోగిస్తున్న పలు దుకాణాలపై సోమవారం దాడి చేసి జరిమానా విధించినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ తెలిపారు. ధనశ్రీ బేకరీ జయమాని జయపాల్‌కు రూ. 3వేలు, గుండా వెంకన్న కిరాణం షాపునకు రూ.3వేలు జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మస్కాపురం సురేష్, జవాన్‌లు కొండేటి వెంకన్న, రఫీ, ఎల్లయ్య, ఖమ్రు, మల్లికార్జున్, విక్రమ్, పరశురాములు, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు పరిరక్షణ సమితి కన్వీనర్‌గా రాము



మద్దిరాల: మద్దిరాల మండల పరిధిలోని కుక్కడం గ్రామానికి చెందిన ఆరునూర్ల రాము జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా కోఆర్డినేటర్‌గా ఎంపికయ్యారు. సోమవారం జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ఆదేశానుసారం రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి ఉత్తర్వులు జారీ చేశారు.

ఆశ్రమంలో అన్నదానం

నాగారం : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ తన జన్మదిన వేడుకలను మండల పరిధిలోని ఫణిగిరి మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల ఆశ్రమంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాసర్ల గణేష్, సోమలింగం, నిమ్మనగోటి సురేష్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

మద్దిరాల : కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సోమవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్వల్పకాలిక్ విస్తారక్ మోర్ల కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, విక్రమాచారి, వడ్డాణం కిరణ్‌కుమార్, పగిండ్ల యాకయ్య, బ్రహ్మదేవర శేఖర్, బొమ్మెర నరేష్, యాటకారి మహేష్, గంగధర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కేజీబీవీల్లో అడ్మిషన్లు ఫుల్

- అర్వపల్లిలోని కస్తూరిబా పాఠశాలల్లో 200సీట్లకు 240మందికి పైగానే అడ్మిషన్లు
- ఇంకా అడ్మిషన్లు పొందేందుకు ప్రతిరోజూ పదుల సంఖ్యలో వస్తున్న విద్యార్థినులు

అర్వపల్లి : కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు ఈసారి అడ్మిషన్లు వెల్లువలా వస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బాలికల అడ్మిషన్లు పెరిగాయి. ఒక్కో కేజీబీవీలో 200సీట్లు ఉండగా ఈ సీట్లు విద్యాసంస్థల పునఃప్రారంభం సమయంలోనే నిండాయి. ఇంకా అదనంగా వందల సంఖ్యలో అడ్మిషన్లు వస్తుండటంతో వీళ్లందరిని ఎలా చేర్చుకోవాలని ప్రత్యేక అధికారులు అనేక పాట్లు పడుతున్నారు. ఒక్కో కేజీబీవీలో సీట్లకు మించి 40 మంది బాలికలకు పైగానే అడ్మిషన్లు ఇచ్చారు.



అర్వపల్లిలోని నాగారం కస్తూరిబా పాఠశాలలో ప్రార్థన చేస్తున్న విద్యార్థినులు

అయినా ఇంకా అడ్మిషన్లు వస్తూనే ఉన్నాయి.

రెండు కేజీబీవీల్లో అడ్మిషన్లు ఫుల్..

జాజిరెడ్డిగూడెం మండలానికి చెందిన కేజీబీవీని అర్వపల్లిలో ఏర్పాటు చేశారు. అలాగే నాగారం మండలానికి సంబంధించిన కేజీబీవీని కూడా తాత్కాలికంగా అర్వపల్లిలోనే ఏర్పాటు చేయగా ఇక్కడే నడుస్తుంది. ఈ కేజీబీవీలలో ఒక్కో దానిలో 200 సీట్లు ఉండగా అర్వపల్లిలో ఉన్న కేజీబీవీలో ఇప్పటికే 245 అడ్మిషన్లు అయ్యాయి. ఇంకా రోజూ పదుల సంఖ్యలో కొత్త అడ్మిషన్లు వస్తూనే ఉన్నాయి. అర్వపల్లిలో నడుస్తున్న నాగారం కేజీబీవీలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఈ కేజీబీవీలో కూడా 200సీట్లకు ఇప్పటికే 240 అడ్మిషన్లు అయ్యాయి. కేజీబీవీలలో ఉన్న సీట్లకు మించి పిల్లలు వస్తుండటంతో చేర్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. కేజీబీవీలలో నాణ్యమైన విద్యతోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుండడంతో పిల్లల సంఖ్య పెరుగుతోంది. గతంలో ఉన్న సీట్లు కూడా పూర్తిగా నిండేవి కావు. కానీ ఈసారి సీట్లు నిండి అదనంగా అడ్మిషన్లు వస్తుండటంతో చేర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది.

245 అడ్మిషన్లు పూర్తి

అర్వపల్లిలోని కస్తూరిబాగాంధీ విద్యాలయంలో 200సీట్లకు గాను ఇప్పటికే 245 అడ్మిషన్లు అయ్యాయి. అదనంగా 40మందికి అడ్మిషన్లు ఇచ్చాం. ఇంకా రోజుకు పదుల సంఖ్యలో కొత్త అడ్మిషన్లు వస్తున్నాయి. కానీ కెపాసిటికి మించి చేర్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది.



\- నాగరాణి, ఎస్ఓ, అర్వపల్లి కేజీబీవీ

అదనంగా చేర్చుకున్నాం

అర్వపల్లిలో తాత్కాలికంగా నడుస్తున్న నాగారం కేజీబీవీలో 240 సీట్లు ఉండగా అన్నీ పూర్తయ్యాయి. అదనంగా 40 మందికి అడ్మిషన్లు ఇచ్చాం. ఇంకా అడ్మిషన్లు వస్తూనే ఉన్నాయి. నాణ్యమైన విద్య, భోజనం, ఇతర వసతులు కల్పిస్తుండటంతో అడ్మిషన్లు పెరుగుతున్నాయి. ఇంకా ఎక్కువ మందిని చేర్చుకుంటే వసతులు కల్పించటం ఇబ్బందిగా మారుతుంది.



\- శిరీన్, ఎస్ఓ, నాగారం

ఉపాధి పనులు పారదర్శకంగా నిర్వహించాలి

నాగారం : ప్రభుత్వం చేపట్టే ఉపాధిహామీ పనులను నిబంధన ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని ఏపీడీ పెంటయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 2020-2023 సంవత్సరానికి గానూ చేపట్టిన ఉపాధి హామీ పనులపై మండల స్థాయిలో ఏర్పాటు చేసిన రెండో విడత సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలో క్షేత్రస్థాయిలో జరిగిన ఉపాధి పనులకు రికార్డుల్లో నమోదు చేసిన పనులకు వ్యత్యాసం ఉన్నట్లు తెలిపారు. పని ప్రదేశాల్లో కొలతల్లో తేడాలు ఉన్నాయని, నిబంధనలను అతిక్రమించి చెల్లింపులు జరిగాయన్నారు. మండలంలో ఉపాధి పనుల్లో రూ.10లక్షల వరకు అవకతవకలు జరినట్లు గుర్తించామని, దీనికి సంబంధించిన ఎవిడెన్స్‌ను సమర్పించాలని అన్నారు. లేని పక్షంలో సొమ్మును రికవరీ చేయాలని ఆదేశించారు. ఉపాధి పనుల్లో పారదర్శకత కోసం రికార్డులు నిర్వహించాలని, గత విడతలో గుర్తించిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఉపాధి పనులపై ప్రతి బుధవారం మండలంలో రివ్యూ చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడినా, పనులపట్ల అలసత్వం వహించినా సంబంధిత సిబ్బందికి మెమోలు జారీ చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఏపీఓ రవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న ఏపీడీ పెంటయ్య

8న వైఎస్సార్ విగ్రహావిష్కరణ సభ

నూతనకల్ : పాలేరు నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 8న నిర్వహించే వైఎస్సార్ విగ్రహావిష్కణ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌టీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చందా వెంకన్న కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. విగ్రహావిష్కరణ సభకు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. సభకు మండల పరిధిలోని గ్రామాల నుంచి కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ నాయకులు రవి, సోమన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం



వెంకన్ననాయక్‌ను సన్మానిస్తున్న రమేష్‌రెడ్డి

భానుపురి : కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో పూర్వవైభవం వస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి మంత్రి జగదీశ్‌రెడ్డికి భయం పట్టుకుందన్నారు. రేవంత్‌రెడ్డి నిబద్ధత కారణంగా కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నాయని తెలిపారు. సోనియా గాంధీ ఏ ఆశయంతోనైతే ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందో ఆ ఆశయాలు కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతాయన్నారు. రాహుల్‌గాంధీ ప్రకటించిన విధంగా పింఛన్లను రూ.4వేలకు పెంచడం జరుగుతుందని, ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు గ్రామాగ్రామాన ప్రచారం చేయాలన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రకు ప్రజల్లో విశేష స్పందన వచ్చిందన్నారు. అనంతరం ఇటీవల బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన పెద్దిరెడ్డి రాజా, నేరేళ్ల మధు, బాషపంగు భాస్కర్, నంద్యాల నరేష్‌రెడ్డి, దున్న బాబు, చిన్నా తదితరులకు పటేల్ రమేష్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన ధరావత్ వెంకన్ననాయక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, షఫీఉల్లా, స్వామినాయుడు, గోదల రంగారెడ్డి, నామా వేణు, వల్దాసు దేవేందర్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, చిలుముల గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిమ్మాపురం సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి కోరారు. సోమవారం తిమ్మాపురంలోని సూర్యక్షేత్రం ఆవరణతోపాటు సమీపంలోని కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయం దగ్గర సూర్యాపేట సత్యసాయి సేవాసమితి, గ్రీన్ క్లబ్, సూర్యక్షేత్రం, కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయాల ఆధ్వర్యంలో సుమారు 200మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు గుండా శ్రీనివాసులు, శ్రీనివాస్, నరేందర్, రాంబాబు, చల్లా శ్రీనివాస్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా ప్రభాకర్, యాదగిరి పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సంఘాల ప్రతినిధులు

ప్రభుత్వ పథకాలపై అవగాహన



కోడూరులో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

తుంగతుర్తి : మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

అర్వపల్లి : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. సోమవారం కోడూరులో సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రజలకు హరితహారం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.

అధికారులకు జీపీ కార్మికుల సమ్మె నోటీసు



ఆత్మకూరులో సమ్మె నోటీసు అందిస్తున్న సిబ్బంది



అర్వపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..

ఆత్మకూర్ (ఎస్) : తమ హక్కుల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బంది మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అధికారులకు సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బండారు సైదులు మాట్లాడారు. సమ్మె కార్యచరణ ప్రణాళికలో భాగంగా నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈ నెల 6 నుంచి సమ్మెలోకి వెళ్తామని చెప్పారు. ఎంపీడీఓ, ఎంపీఓలతో పాటు పోలీస్‌స్టేషన్‌లోనూ సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు పీటర్, ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు తన్నీరు వెంకన్న, కొచెర్ల అశోక్, అన్ని గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

అర్వపల్లి : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లను వెంటనే పర్మనెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మల్టీపర్పస్ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షుడు జీడి కృష్ణ, ఉపాధ్యక్షుడు కన్నెబోయిన శ్రీశైలం, కార్యదర్శి షేక్ యాకూబ్ కోరారు. తమ సమస్యల సాధనకై ఈ నెల 6నుంచి చేపట్టే సమ్మె నోటీస్‌ను సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్.నర్సింహరాజులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి ప్రవీణ్, బాషామియా, లింగయ్య, నాగరాజు, యాదగిరి, వెంకటయ్య, పూలమ్మ, రాములమ్మ, కృష్ణ, వెంకటయ్య, వీరస్వామి, అజిత పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపిక

తిరుమలగిరి : మండల పరిధిలోని అనంతారం మోడల్ పాఠశాలకు చెందిన ఎస్.నందిని, కె.అక్షిత బాసరలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.

మృతుడికి నివాళి

నాగారం: మాచిరెడ్డిపల్లికి చెందిన ఈదుల మల్లయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మృతుడి భౌతికకాయాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేలు సందర్శించి నివాళులర్పించారు. కటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. ఆయనతో పాటు మట్టిగజ్జం అంజయ్య, నాతి మహేష్, యాదగిరి, నాగయ్య తదితరులు ఉన్నారు.

పనులకు శంకుస్థాపన

తిరుమలగిరి: తొండ గ్రామంలో గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలంలో గుండు వెంకటేషం, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, సర్పంచ్ శాతవాహనరావు సోమవారం శంకుస్థాపన చేశారు. దాతలు గుండు యాదమ్మ, కోటిలింగం, శశిరేఖ సమకూర్చిన రూ.30 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకన్న, కార్యదర్శి యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, తదితరులు

ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



సూర్యాపేట : సాయిబాబా ఆలయంలో స్వామిని దర్శించుకునేందుకు క్యూలో నిల్చున్న భక్తులు



సూర్యాపేటలోని సాయిబాబా ఆలయంలో సామూహిక వ్రతం చేస్తున్న భక్తులు



అర్వపల్లిలోని శ్రీయోగా షిర్డీ సాయిబాబా మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

భానుపురి : సూర్యాపేట పట్టణంలో గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం కాగడ హారతి, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వ్రతంలో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం హారతి అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పట్టణ పురవీధుల్లో సాయిబాబా శోభాయాత్రను కనులపండువగా చేపట్టారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ సవరాల సత్యనారాయణ, కార్యదర్శి కామ్లేకర్ శంకర్‌లాల్, కోశాధికారి చలువాది రామారావు, గజ్జల మురళీకృష్ణ, అర్చకులు విశ్వేశ్వరశర్మ, గంగాధర శర్మ పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగాషిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సాయి మందిర వ్యవస్థాపకుడు కడియం రామచంద్రయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ, అర్వపల్లి దేవస్థాన డైరెక్టర్ తోట నర్సయ్య, నాగారం ట్రాన్స్‌కో ఏఈఈ ఎస్. మహేంద్రకుమార్, పగిళ్ల శంకర్, మొల్కపురి చిరంజీవి, పాక వీరేష్‌యాదవ్, కూర శంకర్, మార పాక రాములు, కీర్తి వెంకటేశ్వర్లు, నరేష్, వేముల సత్తయ్య, రమణారెడ్డి, రామనాథం పాల్గొన్నారు.

తుంగతుర్తి : గురు పౌర్ణమిని పురస్కరించుకొని దేవునిగుట్ట తండాలోని సాయిబాబా ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి సతీష్ శర్మ, ఆలయ ధర్మకర్త బాలాజీ, గిరి, మధు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గురు పూజోత్సవం

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సోమవారం గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోపాల్‌రావు, హెచ్ఎంలు కళారాణి, తీకుళ్ల సాయిరెడ్డి, ఉపాధ్యాయులు సుజాత దేవి, అరుణ, నిర్మల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వర్గస్తులైన తమ గురువులను గుర్తు చేసుకుంటూ వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలేబోయిన నర్సయ్య యాదవ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : దేవునిగుట్టతండాలోని సాయిబాబా ఆలయంలో అన్నదానం చేస్తున్న భక్తులు



చివ్వెంల : గురువుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



చివ్వెంల : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి

గ్రీవెన్స్‌డేతో సమస్యలు పరిష్కారం

మద్దిరాల : గ్రీవెన్స్‌డేతో సమస్యలు పరిష్కరించబడుతాయని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రతి సోమవారం గ్రీవెన్స్‌డేలో దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏపీఓ వెంకన్న, ఏపీఎం మైసయ్య, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

సాక్షి ఎఫెక్ట్..

తిరుమలగిరి : వెలిశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్న భోజనాన్ని అందజేశారు. 'అర్థాకలితో పాఠశాల విద్యార్థులు' అనే కథనం ఈ నెల 1న సాక్షి దిన పత్రికలో రావడంతో జిల్లా అధికారుల ఆదేశానుసారం సోమవారం పాఠశాలలో విద్యార్థులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సాక్షి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



కోడూరు పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దాత

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని విద్యుత్ శాఖ రిటైర్డు అధికారి, దాత చెంచల సోమనాథం అన్నారు. కోడూరు యూపీఎస్‌లో తన మనుమరాలు శ్రీహన్షిత చెంచల జన్మదినం సందర్భంగా సోమవారం పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు విలువైన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ తండు దశరథ, హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు సాయిలు, రాము, వార్డు సభ్యుడు పి. నాగయ్య, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యం

కోదాడఅర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై నెలరోజులు అవుతున్నా పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు అందించడంతో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొల్లినేని రాజేష్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కోదాడలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట టీఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈఓ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పట్టా నాగరాజు, పట్టణ నాయకులు బొడ్డు నవీన్, చరణ్, అశ్వక్, ఆకాశ్, జానీపాషా, మణికుమార్, మోష, వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నూతనకల్ : ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత సాధనకై ఈ నెల మూడో వారంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాల్వాయి పరశురాములు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణ సాధనలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిరంజీవి, యాకస్వామి, వెంకటేష్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

నాగారం : లక్ష్మాపురం గ్రామానికి చెందిన దురుసోజు సోమయ్య నిరుపేద కావడంతో పాటు అతడికి ఉండేందుకు ఇల్లు కూడా లేకపోవడంతో విషయం తెలుసుకున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అతడికి ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు సోమవారం ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటపల్లి సుధాకర్, దేశగాని నర్సయ్య, బుక్క శ్రీను, యాకోబు, వెంకన్న, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్ చైర్మన్ నివాసానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



సూర్యాపేట రూరల్ : డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ నివాసానికి సోమవారం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వచ్చారు. జానయ్య యాదవ్ కుమారుడు సాయి గణేష్ వివాహం ఇటీవల జరిగింది. గణేష్‌కు ప్రవీణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఆయన వెంట కౌన్సిలర్లు రేణుక, రఫీ, చాంద్‌పాషా, కుంభం వెంకన్న యాదవ్, సైదులు, కోటి, ఉదయ్ తదితరులు ఉన్నారు.